
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 14 జులై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలను వెంటనే అందజేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించి నెల దాటిపోతున్నా బదిలీ అయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం నేటి వరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధి కారికి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవ కోటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు,ప్రధాన కార్యదర్శి జివి.చలపతి కోశాధికారి ఏ. మురళీధర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి ,ఎస్ కె ఖాజావలి జి.దయాకర్, జిల్లా నాయకులు ఎస్.కె.జమీర్‌అహమద్ ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

'రంగడి' గుడిలో లీలలు..అంతంతకాదయ్యా..!

రంగనాయకస్వామి గుడిలో అధికారులు, సిబ్బంది లీలలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఎవరూ ఊహించిన అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, కలిపి పెద్ద మొత్తంలో నగదు, నగలు, వెండి తారుమారు అయినట్లు తెలుస్తోంది. ఎసిబి అధికారుల దాడులు నాలుగో రోజు గురువారం కూడా కొనసాగాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు ఎగ్గొట్టి నిధులు దుర్వినియోగం చేస్తున్న అధికారులు ఆఘమేఘాలపై ప్రభుత్వానికి రూ.41 లక్షలు చెల్లించారు. గత 12 సంవత్సరాల నుండి దేవాలయ భూముల, ఆస్తులపై లీజు వచ్చేదానిలో ఖర్చుపెట్టడంలో నిర్లక్ష్యం వహించిన కారణంగా దేవాలయ ఆదాయానికి రూ.4 కోట్లు నష్టం జరిగినట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. సోమవారం నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కేజీ బంగారం, 220 గ్రామల వెండి మాయం అయినట్లు లెక్కతీశారు. నేడు కూడా సోదాలు కొనసాగనున్నాయి.

-నిర్లక్ష్యం ఖరీదురూ.4 కోట్లు నష్టం
-ఆగమేఘాలపై రూ.41 లక్షలు ప్రభుత్వానికి చెల్లింపు
-కేజీ బంగారం, 220 గ్రాముల వెండి మాయం
-కొనసాగుతోన్న ఎసిబి సోదాలు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నగరంలోని రంగనాయకులు పేటలోని సుదీర్ఘ చరిత్ర కలిగిన రంగనాయకులు గుడిలో లీలలు అంతింతకాదయ్య అన్నట్లు ఉంది పరిస్థితి. భక్తులు స్వామి వారికి అందజేస్తున్న కానుకలు, భూములను అక్కడే తిష్ట వేస్తోన్న అధికారులు, సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా కాజేస్తున్నారు. ఈ విషయంలో పాలకవర్గం అధికారపార్టీల చేతుల్లో ఉండడం, అధికారులు నేతలకు తానా తందానా అనడం, ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎవరికి తోచినట్లు వారు వ్యవహరించారని తెలుస్తోంది. పాలకవర్గ ఛైర్మన్లు, కమిషనర్, ఉద్యోగులు, సిబ్బంది సంవత్సారాల తరబడి అక్కడే తిష్ట వేయడంతో అంతా గుట్టుచప్పుడు కాకుండా పోతుంది. నూతన పాలకర్గం, నూతన కమిషనర్ వచ్చిన సమయంలో బంగారు, వెండి, భూములు, ఫండ్ అంతా లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు జరిగిపోయింది. రంగనాయకుల స్వామి దేవాలయంలో అక్రమాలు జరుగుతున్నాయని, కొందరు వ్యక్తులు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిని అందుకున్న ఏసిబి డిఎస్‌పి మోహన్‌రావు నేతృత్వంలో సోదాలు జరుగుతున్నాయి. సుమారు పది సంవత్సరాల నుంచి జరిగిన లావాదేవీలు, భక్తులు సమర్పించిన కానుకలు, దేవుని భూములు లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చిన నగదు ఎక్కడ, ఎలా ఉంది అనే విషయాలను లెక్కలు తీస్తున్నారు. గురువారం రాత్రి కూడా సోదాలు సాగాయి. శుక్రవారం జరగనున్నాయి.

నిర్లక్ష్యం ఖరీదు రూ.4 కోట్లు..!

రంగనాయకుల స్వామి దేవాలయంలో జరుగుతోన్న ఎసిబి సోదాల్లో అనేక అక్రమాలు, అవినీతి, నిర్లక్ష్యం, కలిపి పెద్ద ఎత్తున బయటపడుతున్నాయి. గురువారం అధికారుల పరిశోదనలో ప్రభుత్వ భూములు,ఆస్తులపై వచ్చే లీజును వినియోగించే విషయంలో అడ్డదిడ్డంగా వ్యవహరించారు. దేవాలయ ఆదాయం పిక్సిడ్ డిపాజిట్‌పై వచ్చే వడ్డీలో మూడో వంతు, రీ ఇన్‌వెస్ట్‌మెంట్ చేయాలి, ఇది జరగలేదు. జనరల్ ఫండ్‌తో కలిపి ఖర్చు చేశారు. 12 సంవత్సరాల కాలంలో రూ.4 కోట్ల దేవాలయ ఆదాయాన్ని దెబ్బతీసినట్లు అధికారులు లెక్కలు తీశారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా కాజేశారు. దీంతోపాటు ప్రభుత్వానికి దేవాలయ అధికారులు ఆడిట్ ఫండ్, ఇతర రకాల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అది జరగలేదు. గురువారం దేవాలయ అధికారులు ఆఘమేలాలపై రూ.41 లక్షలు చెల్లించారు. ఆడిట్‌లో బయటపడక పోవడం, ఎవరూ పట్టించుకోకపోవడం, పాలక వర్గ సమావేశాల్లో ప్రశ్నించకపోవడంతో అందరూ తలో చేయి వేశారని తెలుస్తోంది. అధికారుల వ్యవహరించిన తీరు చూసి ఎసిబి అధికారులే అవాక్కయ్యారు. బుధవారానికి కేజీ బంగారం ఆభరణాలు మాయమయ్యాయని, ఎసిబి అధికారుల గుర్తించారు. 220 గ్రాములు వెండి కూడా కనిపించ లేదు. గురువారానికి మరికాస్త అక్రమాలు బయటపడ్డాయి. శుక్రవారం కూడా సోదాలు నిర్వహించనున్నారు. మరికొన్ని బయటపడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.



బీడీ కార్మికులను చైతన్యపరిచేందుకు పోరాటం

బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి దెబోషిష్‌రాయ్

ప్రజాశక్తి-నెల్లూరు :మైనారిటీల్లోనే నిరుపేదలే బీడీ కార్మికులుగా ఉన్నారని, వారిని చైతన్యపరిచేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరముందని బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ ఆలిండియా కార్యదర్శి దెబోషిష్ రాయ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్ర భవన్‌లో నిర్వహించిన ఏపి బీడీ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి సిఐటియు నాయకురాలు ఎస్‌కె రెహానా బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఆలిండియా కార్యదర్శి దెబోషిష్‌రాయ్ మాట్లాడుతూ దక్షిణ భారత రాష్ట్రాల్లో మైనార్టీ వర్గానికి చెందిన వీరే బీడీ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్మికులకు బీడీల కంపెనీ పేర్లు తెలుసు కాని కంపెనీ యజమానులు తెలియదన్నారు. మధ్య దళారులను ఏజెంట్లుగా పెట్టుకొని వారి ద్వారా కార్మికులకు బీడీ చుట్టే ఆకు, పొగాకు అందజేస్తా రన్నారు. ఈ కార్మికులకు అతి తక్కువ వేతనం చెల్లిస్తూ అధిక స్థాయిలో లాభాలను కంపెనీ యజ మానులు ఆర్జిస్తున్నా రన్నారు. ఈ సమాచారాన్ని దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న బీడీ కార్మికులకు తెలియజేసి, చైతన్య పరిచి పోరాటం చేసేందుకు సిద్ధం చేయాల్సిన అవసరముందన్నారు. ప్రతి బీడీ కార్మికునికి గుర్తింపు కార్డు, లాక్‌బుక్ అందజేయాలని, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, వంటి సౌకర్యాలు కల్పించి బీడీ కార్మికులు ఆరోగ్యపరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయి బీడీ యూనియన్ కమిటీలను ప్రకటించారు.


మాట్లాడుతున్న దెబోషిష్‌రాయ్

ఎపి బీడీ అండ్ సిగార్ వర్కర్స్ రాష్ట్ర కో కన్వీనర్‌గా ఓబుల్

ఎపి బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్‌గా ఓబుల్, కో-కన్వీనర్‌గా చైతన్యలను రాష్ట్ర సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. రాష్ట్ర కన్వీనర్,కో- కన్వీనర్‌గా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని బీడీ కార్మికుల ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందజేయాలని, బీడీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి భవిష్యత్తులో బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



బీడీ అండ్ సిగార్ జిల్లా గౌరవాధ్యక్షురాలుగా రెహానా బేగం

బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా ఎస్‌కె రెహానాబేగం, అధ్యక్షురాలిగా ఎస్‌కె గుల్‌జాన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె షంషాద్‌తో 13 మంది సభ్యులతో కమిటీని ప్రకటించారు. సిఐటియు జిల్లా నాయకులు కె.అజయ్ కుమార్, డి.అన్నపూర్ణమ్మ, జి.నాగేశ్వరరావు, కడప జిల్లా నుంచి శ్రీ నివాసులురెడ్డి, మూర్తి, అన్నమయ్య జిల్లా నుంచి రామాంజనేయులు, సత్యసాయి జిల్లా నుంచి నర్సింహులు, శ్రీకాళహస్తి నుంచి పుల్లయ్య, నెల్లూరు నుంచి కొండా ప్రసాద్, ఖలీల్‌భాయ్, సర్దార్, అల్లాడిగోపాల్, రాజా, సురేష్ ఉన్నారు.



కాలం చెల్లిన భవనాలకు చెల్లుచీటి...!

మున్సిపల్ అధికారుల నోటీసులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పోరేషన్ పరిధిలో వందేళ్ళ పూర్తి చేసికొని శిధిలావస్తంలో ఉన్న కాలం చెల్లిన భవనాలకు తొలగించడానికి మున్సిపల్ అధికారులు సిద్దమౌతున్నారు. నెల్లూరు నగరం పాత మున్సిపాలిటీ పరిధిలో పెద్దబజార్, స్టోన్‌హౌస్‌పేట, కాపువీధి, రంగనాయకుల పేట వంటివి ఉన్నాయి. ఇవన్నీ వందేళ్ల క్రితం నిర్మాణాలు జరుపుకున్నాయి. ఇటీవల కాలంలో తొలగించి నూతన భవనాలు కట్టించుకుంటున్నారు. అప్పటి నిర్మాణాలు సున్నం, మట్టి, ఇతర వస్తువులతో నిర్మాణాలు జరిగేవి., ఇప్పుడు వాటిని తొలగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల డిల్లీలో పాత భవన కూలిపోయి భారీ ప్రాణనష్టం జరిగింది. ఇలాంటి ప్రమాదాలకు తావు లేకుండా పాత భవనాలను తొలగించాలని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నోటీలు జారీ చేశారు. నగరంలోని పెద్ద బజార్‌లో పాత భవనం శిధిలావస్థకు చేరుకుంది. ఈ ప్రాంతంలో ఉండే వ్యాపారులు, ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. టౌన్‌ప్లానింగ్ అధికారులు పరిశీలించి కమీషనర్ వికాస్ మరమ్మత్‌కు తెలియజేశారు కమీషన్ న్యూ సురేష్ ఫ్యాన్సీ, రాఘవేంద్ర స్వామి ఫ్యాన్సీ, ఎన్. వంశీకృష్ణలకు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో తొలగించాలని లేదంటే తామే తొలగిస్తామని అధికారులు నోటీసులు ఇచ్చారు. ముగ్గరిలో ఒకరు తొలగించగా, ఇద్దరు మాత్రం మొండికేసినట్లు తెలుస్తోంది. దీనికి కొందరు అడ్డపడుతున్నట్లు సమాచారం. . మున్సిపల్ అధికారులు ప్రజలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఈ ప్రాంత ప్రజలు హర్షిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఎలా ముందుకుపోతారో చూడాలి.


నగరంలోని పెద్ద బజార్‌లో శిధిలావస్థకు చేరుకున్న భవనం

పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కందుకూరు : ఇంటర్ విద్యా ర్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు అందించ చలేమని, ఈ ఏడాది విద్యార్థులే కొనుక్కోవాలని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడం దారుణమని, ప్రభుత్వ ప్రకటనను ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు ఖండించారు. గురువారం ఎస్ఎఫ్ఐ కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుంచి ఆర్‌డిఒ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేదన్నారు. గతంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలలు కళకళ లాడేవన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేయడం జూనియర్ కళాశాలల్లో డ్రాప్ అవుట శాతం పెరిగిందన్నారు.. కందుకూరులోని ఎస్‌సి బాలుర వసతి గహాన్ని గత 20 సంవత్సరాలు నుంచి అద్దె భవనంలోనే నడపడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలని కందుకూరు ఎస్సీ బాలుర కాలేజ్ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీహర్ష ,కందుకూరు పట్టణ సహాయ కార్యదర్శి రాజకుమార్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఇశ్రాయేలు,అశోక్ మురళి,ఆకాష్ ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్నఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఏబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన మున్సిపల్ కార్మికులు ప్రదర్శన చేపట్టారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ కరోనా వారియర్స్ అయిన మున్సిపల్ కార్మికులకు వైసిపి ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్న సందర్భంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశాడన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న పట్టించుకోలేదన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ యూని యన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె పెంచల నరసయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎం సునీల్,ఎం అశోక్, నాయకులు లోకేష్, కష్ణ, ముని మోహన్ బాబు, షబ్బీర్, మరియన్న, ఆనంద్, వంశీ,బాలాజీ, మారుతి,చెన్నయ్య,కామాక్షమ్మ, భాగ్యమ్మ,కొండమ్మ, చంద్రమ్మ ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

రేపు లోకేష్ పాదయాత్ర..!

ఘన వీడ్కోలకు టిడిపి నేతల ఏర్పాట్లు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :ఉమ్మడినెల్లూరు జిల్లాలో టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర రేపు చివరి రోజు. సుదీర్ఘంగా సాగుతోన్న నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 13, 14 తేదిల్లో బ్రేక్ ఇచ్చారు. మంగళగిరి కోర్టుకు హాజరుకావాల్సి ఉండడంతో ఆయన తాత్కలిక బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసింది. తిరిగి రేపు శనివారం సాయ ంత్రం 4 గంటలకు ప్రారంభం కానుంది. అటు తరువాత ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజక వర్గంలోకి ప్రవేశిస్తుంది. గత నెల 13న కడప జిల్లా నుండి ఆత్మకూరు నియోజకర్గంలో ప్రవేశించింది. టిడిపి నేతలు ఊహించిన దానికంటే ఘనంగా నెల రోజులు 10 నియోజకవర్గాల్లో సాగింది. రేపటితో ఉమ్మడి నెల్లూరు జిల్లా పూర్తికానుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని నెల్లూరు జిల్లాలోని ముఖ్యనేతలంతా లోకేష్‌కు ఘనమైన వీడ్కోలు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. పెద్ద ఎత్తున తరలిరావాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పిలు పునిచ్చారు.



నిలిచిన నీటి సరఫరా

చర్యలు చేపట్టని అధికారులు గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మాలకొండ్రాయునిపాలెంలో మంచినీటికి గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. గత వారం రోజుల నుంచి నీటి సరఫరా ఆగిపోయిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రాళ్లపాడు - రోళ్లపాడు రక్షిత మంచినీటి పథకం నుంచి సరఫరా జరగాల్సి ఉండగా గ్రామంలోకి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం అధికారులకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోలేదంటున్నారు. రక్షిత మంచి పథకం నిర్వహణకు కోట్లు ఖర్చు చేస్తున్న గుత్తేదారుడు నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా కొరవడిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. వారం రోజులు నుంచి నీళ్ల రాకపోతే ఎలాంటి చర్యలు తీసు కోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు బోరింగ్ దగ్గర నీటిని వాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోని గ్రామంలోని నీటి సరఫరా జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



28 నుంచి మహిళా పోరు యాత్ర

కరపత్రాలు ఆవిష్కరించిన ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు : త్వరలో ఐద్వా ఆధ్వర్యంలో జరిగే మహిళా పోరు యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని జనార్ధన్ కాలనీలో గురువారం ఐద్వా సమావేశం జరిగింది. కందుకూరు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం పద్మ అధ్యక్షత వహించారు. కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్‌కె మల్లిక మాట్లాడుతూ ఈనె నెల 28వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు ఐద్వా ఆధ్వర్యంలో మహిళలపై జరిగే హింసను అరికట్టాలని కోరుతూ మహిళ పోరుయాత్ర జరుగు తుందన్నారు. మహిళలందరూ పాల్గొనాలని జయప్రదం చేయాల న్నారు. ఐద్వా సంఘం జిల్లా నాయ కులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ మద్యం మత్తుకు యువత బానిస అవుతుం దన్నారు. మద్యం కారణంగా సమాజానికి అనేక రకాలుగా నష్టం జరుగుతున్నా ప్రభుత్వాలు మద్యం షాపులు నడపడం శోచనీయమన్నారు. ఎన్నికల ముందు మధ్య నిషేధం అమలు చేస్తామని చెప్పిన వైసిపి ఆదిశగా చర్యలు చేపట్టలేదన్నారు. ఎస్‌కె అస్మా, ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

వైసిపి గ్రాఫ్ పెరిగింది..!

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి -రాపూరు జిల్లాలో వైసిపి గ్రాఫ్ పెరిగిందని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాపూరు తెలుగుగంగ అతిథి గహంలో రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలవైసిపి నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈనెల 21వ తేదీన వెంకటగిరిలో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యట నను విజయ వంతం చేయాలన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల న్నారు. వైసిపికి గ్రాఫ్ పెరిగిందే కానీ.. ఎక్కడా తగ్గలేదన్నారు. వెంకటగిరి నియోజవర్గంలో లోకేష్ ఏడు రోజులు పాదయాత్ర చేస్తే ఏడుగురు కార్యకర్తలు కూడా టిడిపిలో చేరలేదన్నారు .స్థానిక ఎంఎల్‌ఎ మభ్యపెట్టినప్పటికి ఎవరూ పార్టీని వీడలేదన్నారు.


మాట్లాడుతున్న రాంకుమార్‌రెడ్డి

వైస్ ఎంపిపిగా పెంచల్‌రెడ్డి

ప్రజాశక్తి -రాపూరు : రాపూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్య మండల వైస్ ఎంపిపి -1 ఎన్నిక జరిగింది. ఈ ఈ ఎనికలో వైసిపి సభ్యుని పొలంరెడ్డి పెంచల్ రెడ్డిలు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రత్యేక అధికారి తిరుపతయ్య నూతనంగా ఎంపికైన వైస్ ఎంపిపి పెంచల్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. అనంతరం మండల అభివద్ధి అధికారి అప్పాజీ తో పాటు మండల నాయకులు పెంచల్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : నెల 15వ తేదీ నుంచి కందుకూరు నియోజకవర్గంలో జరిగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు లోకేష్ పాదయాత్ర కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుం దన్నారు. ఆయనకు స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని చెప్పారు .లింగసముద్రం మండలం వెంగళాపురం గ్రామం వద్ద లోకేష్ బస ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలోని ముఖ్య నాయకులతో చర్చిస్తారని చెప్పారు. 16వ తేదీ వలేటివారిపాలెంలో జరిగే బహిరంగ సభలో మాట్లాడతారన్నారు. వెనకబడిన ప్రాంతమైన కందుకూరు అభివద్ధి కోసం లోకేష్ కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వలంటీర్ల ద్వారా ముందు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు.. మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి విషయంపై లోకేష్ మాట్లాడతారన్నారు. కందుకూరుని ప్రకాశం జిల్లాలో తిరిగి కలపాలనే విషయం ప్రస్తావిస్తారని తెలిపారు. లోపాలను ఎత్తి చూపిస్తే మహీధర్ రెడ్డి తట్టుకోలేక ప్రతి విమర్శలకు దిగుతున్నారన్నారు. నాయకులు నార్నె రోశయ్య, జనగర్ల నాగరాజు, దామా మల్లేశ్వరరావు, గోచిపాతల మోషే, ముచ్చు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఇంటూరి, దివి శివరాం

విఆర్. కోట విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో సీట్లు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని విఆర్.కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మొదటి,ద్వితీయ స్థానాలల్లో నిలిచిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో సీట్లు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఇందిరమ్మ గురు వారం చెప్పారు. గల్లా సౌమ్యాకు నూజివీడు, చెరుకూరి హాన్సికాకు ఒంగోలులో సీట్లు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఇద్దరూ విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు.


హాన్సిక


జి సౌమ్య

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బీరకాయల మాధవరావు గురువారం తెలిపారు. నవులూరి అక్షయ శ్రీకా కుళం, పువ్వాడి ధనుష్ ఒంగోలులో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎంతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటి చైర్మన్ పచ్చవ మహేష్, సర్పంచ్ దువ్వూరి కృపమ్మ, మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు అభినందించారు.


పువ్వాడి ధనుష్


నవులూరి అక్షయ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మానుగుంట


గుడ్లూరులో..

గుడ్లూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి నూటికి నూరు శాతం అందేటట్లు చూడాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. గుడ్లూరు మండలం ఊరేటిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపిడిఒ చంద్రసేన్, తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, జడ్పిటిసి సభ్యులు కే బాపిరెడ్డి, ఎంపీపీ పులి రమేష్, గ్రామ సర్పంచ్ గడిపినేని వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు నేరుగా ఇంటి వద్దనే ఇచ్చి కార్యక్రమం దేశంలోనే ఎక్కడ లేదని మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య చెప్పారు. గురువారం లింగసముద్రం పంచాయితీలోని సచివాలయం-1,2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తమకు అవసరమైన సర్టిఫికేట్లు కోసం ప్రభుత్వ కార్యలయాలు చుట్టు తిరగకుండా,వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమం తీసు కొచ్చారన్నారు. గ్రామస్తులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఎంపిడిఓ శేషుబాబు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ మేకబోయిన శ్రీనివాసులు, లింగసముద్రం సర్పంచ్ పులి రాఘవులు,వైసిపి నాయకులు సూరం కొండారెడ్డి,ఉప్పతి బాబురెడ్డి,మైలా కేశవరావు ఉన్నారు.


లింగసముద్రంలో..

తోటపల్లిగూడూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జగనన్న సచివాలయాల ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్ర బాబు తెలిపారు. గురువారం మండలంలోని వరకువిపూడి, ఈదూరు పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. తహశీల్దార్ హమీద్, ఎంపీడీఓ కన్నం హేమలత ల ఆధ్వర్యంలో, సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, టంగుటూరు పద్మనాభ రెడ్డిల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, వైసీపీ కన్వీనర్ శంకరయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

మాలకొండలో డ్రెయినేజీ ఏర్పాటు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతి మాలకొండ గ్రామంలో సైడు కాలువలు లేకపోవడంతో నీరు వెళ్లే మార్గం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల అయ్యవారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ సమస్యపై గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, అధికారులకు విన్నవిం చారు. ఇందులో భాగంగా వచ్చిన నిధులతో డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. దీంతో గ్రామంలో డ్రైనేజీ సమస్య తీరిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శిరీష, ప్రజలు పాల్గొన్నారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతి

తోటపల్లిగూడూరు :ఓ గుర్తు తెలియని వ్యక్తి మతి చెందిన ఘటన గురువారం రాత్రి సంబవించింది. వివరాల మేరకు.. నెల్లూరు నగరానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి (45) తోటపల్లిగూడూరు మండలం సాలిపేట సెంటర్లో మతి చెంది ఉండదాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. కాగా మతుడు షటర్ల గ్రిల్స్ కు సంబంధించిన పనులు చేస్తుంటాడని తెలియ వచ్చింది. నెల్లూరు నుంచి సాలిపేటకు గ్రిల్స్ కు గ్రీజు పెట్టె పనికి వస్తుంటాడని తెలిసింది. కాగా మతుడు మద్యం సేవించి వున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ జంపాని కుమార్ పోస్టుమార్టం కోసం మత దేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి: స్థానిక వెంగళరావు నగర్‌లో గల మునిసిపల్ పాఠశాల నుంచి 10వ తరగతిలో కావలి నియోజక వర్గంలోనే 580 మార్కులతో మంచి ర్యాంక్ సాధించిన విద్యార్థినిని అభినందించారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి. ప్రతాప్ కుమార్ రెడ్డి ద్వారా రూ.15వేలు నగదు బహుమతి అందుకున్న విద్యార్థిని తుమ్మల. సుమాంజలిని గురువారం హ్యాపీ సేవా సంస్థ ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా మాట్లాడుతూ "ట్రిపుల్ ఐటి" లో ఫస్ట్ లిస్ట్‌లోనే సుమాంజలి పేరురావడం నూజివీడు క్యాంపస్ కు ఎంపికైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉన్నత చదువులు అధిరోహించి మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా, సంస్థ సలహాదారు చేవూరు. ప్రభయ్య, జాయింట్ సెక్రటరీ మారుబోయిన. నాగరాజు, సభ్యులు షేక్. చాన్ బాషా, యూత్ సొసైటీ అధ్యక్షులు ఎం.వి.ఎస్.ప్రసాద్, తండ్రి తుమ్మల. సూరిబాబు, తల్లి తుమ్మల. మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కావలిలో అభినందిసుత్న దృశ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు నాగిశెట్టి మనస్విని, బోడె లహరి, కొండా లహరి ట్రిబుల్ ఐటిఐకి ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు తెలియ జేశారు. విద్యార్థినులను ప్రిన్సిపల్, పిఎంసి చైర్మన్, సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఉదయగిరి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఏడు మంది ట్రిబుల్ ఐటీ విద్యార్థులను ఆధ్యాత్మిక బందం అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ అల్తూరి రామిరెడ్డి హైస్కూల్లో చదువుతున్న ఏడు మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడంపై హెచ్ఎం బాలకేశవులు ఆధ్వర్యంలో ఈ అభినందన సభను నిర్వహిస్తున్నమని అధ్యాపక బందం తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: మారుమూల ప్రాంతమైన విరువూరులో విద్యా కుసుమం వికసించింది. మండలంలోని విరువూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 559 అత్యధిక మార్కులు సాధించి పేరు గడించిన పోలిబోయిన అభినయను ఉపాధ్యాయులు అభినం దించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటిలో సీటు లభించడం పట్ల ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు,ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి తర్ఫీదు లేకుండానే మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తేవడం అభినందనీయమన్నారు.


వరికుంటపాడులో

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక ఆదర్శ పాటశాలలో 10 వ తరగతి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన 6 మంది విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి ట్రిబుల్ ఐటీకి ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసులు తెలిపారు. బి. హాసిని 579/600 ఎన్. జ్ఞానేశ్వర్ రెడ్డి 572/600 ఎం. మౌనిక 570/600 న్యూజీవీడు ట్రిపుల్ ఐటి కి ఎన్నిక కాగా సిహెచ్. మహాలక్ష్మి 570/600 డి. విష్ణువర్ధన్ 555/600 ఏం.లక్ష్మి భార్గవి 563/600 ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీ కి ఎన్నికయ్యారు. 6 సీట్లు మోడల్ స్కూల్ కి దక్కడం చాలా గర్వంగా ఉందని ప్రిన్స్‌పల్ శ్రీను తెలియజేశారు.





నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, నాగులవరం వాస్తవ్యులు కాండ్ర గంగినాయుడు కుమారుడు కాండ్ర సతీష్ ఆదరణ కేంద్రంకి, రూ15వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీ యమన్నారు, రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేయడం సామాన్యమైన విషయం కాదన్నారు.సతీష్ ప్రతినెలా 1వ తేదీ తాము అడగకుండానే సహాయం చేసే గొప్ప వ్యక్తికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో, బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్, యవనేస్తం సభ్యులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి ఆత్మకూరుఆత్మకూరు: ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవతో ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మండలంలోని వెన్నవాడ గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన గురువారం చేశారు. డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేయడంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికు స్థానికులు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల, స్థానిక వైసిపి నాయకులు జగన్నాథం ప్రసాద్, డి.ప్రసాద్, విజయ నరసింహారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, టి.బలరామిరెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

రెండవ విడత దరఖాస్తులకు ఆహ్వానం


ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ 2023-24 సంవత్సరములకు గాను ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్ లలో 2వ విడత ఖాళీలను భర్తీ చేయుటకు పదవ తరగతి పాసైన ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ షేక్.గౌస్ బాషా ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీ సాయంత్రం 5గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు సమీప ఐటిఐ ప్రభుత్వ కళాశాల నందు 1-8-23 లోగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వెరిఫికేషన్ చేసుకున్న అభ్యర్థులు 3-8-23 న హసనాపురం లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గౌస్ భాష మాట్లాడుతూ పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.


13వ తేదీ అమ్మవారు ఊరేగింపు

ప్రజాశక్తి-కావలి

ఆషాఢ మాససందర్భంగా ఈ నెల 13వ తేదీనపట్టణ మహిళలు ఆధ్వర్యంలో శ్రీ కలుగొళ్ల అమ్మవారికి సారేతో ఊరేగింపు జరుగుతుంది. ఈ ఊరేగింపు స్థానిక ఐదు లాంతర్ల సెంటరు నుండి 13వ తేదీ మంగళవారంఉదయం 9.30 నిమిషాలకుఊరేగింపు బయలు దేరుతుంది.


అర్హులందరికీ సంక్షేమ ఫలాలే జగనన్న లక్ష్యం..


ఆత్మకూరు రూరల్‌లో



ఆత్మకూరు పట్టణంలో


బిట్రగుంటలో


జలదంకిలో


కావలిరూరల్‌లో


వరికుంటపాడులో


విడవలూరులో


మర్రిపాడులో


ఉదయగిరిలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆ లక్ష్యంలో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బట్టేపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలియజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన 11 రకాలైన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. వారం రోజుల నుంచి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గ్రామంలోని అన్నీ గహాలను సందర్శించి నిర్వహించిన సర్వే ద్వారా వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఉపయోగించుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వాసుపల్లి లక్ష్మిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సర్పంచ్ చెరుకూరి చిన్న చెంచయ్య, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎఒ,ఎంఎఒ, పంచాయతీ కార్యదర్శులు , రెవెన్యూ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జలదంకిలో సురక్ష

మండలంలోని కమ్మవారిపాలెం గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రైతుల సమస్య వెలుగులోకి వచ్చింది. గత సంవత్సరం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని మిల్లర్లకు రైతన్నలు అమ్ముకోగా ఇప్పటికీ తమకు బాడుగ డబ్బులు అందలేదని గ్రామ రైతులు జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారుల దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు, ఎంపీడీఓ శ్రీధర్ బాబులు సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి రైతన్నలకు నగదు అందేలా చూస్తామన్నారు. గ్రామానికి చెందిన వికలాంగులు పొట్లూరి మమత తనకు ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యానని అధికారులకు విన్నవించారు. తాను గొలగమూడి మండలం, అనికేపల్లి గ్రామం నుంచి కమ్మవారిపాలెం గ్రామానికి వచ్చానని, ఆధార్ కార్డు పోగొట్టుకున్నానని తెలిపారు. ఆధార్ కార్డు కోసం ఎన్నో సార్లు ప్రయత్నించిన కూడా తనకు ఆధార్ కార్డు రాలేదని అధికారులే దారి చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేసి ఆధార్ కార్డ్ ఇప్పించేందుకు కషి చేస్తామని సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు ఎంపీడీవో శ్రీధర్ బాబులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా 89శాతం మేర వాలంటీర్లు సర్వే నిర్వహించారని అభినందించారు. కార్యక్రమంలో పిఆర్ఏఈవై.వాణి, పంచాయతీ కార్యదర్శి చౌటూరి సురేష్, విఆర్ఒ కెవి. మణికంఠ, సచివాలయం కన్వీనర్‌లు సూరపనేని వెంకటేశ్వర్లు, కొంజేటి తిరుపతయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వరికుంటపాడు

మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయభాస్కరరావు, పాల్గొ న్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రా లను అందిస్తూ ప్రజలకు సమయపాలనతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అనంతరం మాగంటి శ్రీనివాసులు నాయుడు (సిద్ధయ్య) మాట్లాడుతూ మా పంచాయతీలో విద్యుత్, జగనన్న లేఅవుట్లు సమస్య ఉందని, సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలీ అహ్మద్, ఎంపీపీ గవద కట్ల వెంకట లక్ష్మమ్మ, ఎంపీడీఓ విజయభాస్కరరావు, సర్పంచ్ చల్ల కొలుసు నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

మర్రిపాడు

మండలంలోని రామానాయుడుగ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ మస్తాన్ ఖాన్ గురు వారం నిర్వహిం చారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అంధించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్లు బ్బిరెడ్డి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, జిల్లా ఐటి వింగ్ అధ్యక్షులు కొప్పోలు వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పి. వెంకటేశ్వర్లు, నందవరం సర్పంచ్ రామ్మోహన్, ఎపిలిగుంట ఎంపీటీసీ హాజరత్ రెడ్డి, గంగినేని రవీంద్రబాబు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కావలిరూరల్

మండల పరిధిలోని తుమ్మలపెంటలో గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుమారి ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ మాధవ రెడ్డి, ఏఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్‌పిటిసి సభ్యులు జంపని రాఘవులు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కుమారి శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్, ఎక్స్ ఎంపీపీ కోడూరి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఉచిత సేవలను అందజేయడం సంకల్పంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వినూత్న రీతిలో జగనన్న సురక్ష పథకాన్ని అమలులోకి తెచ్చారని జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని విఆర్వో ఆఫీస్ సచివాలయం లో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 6,10,11 వ వార్డుల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ , షేక్ సర్దార్ , సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి , ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు.కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి 6 వార్డు కౌన్సిలర్ శ్రీమతి విజయ జ్యోతి 10 వార్డు కౌన్సిలర్ తుమ్మల త్రివేణి 11వ వార్డు కౌన్సిలర్ గుడి సంధ్య 6 వార్డు కన్వీనర్ లెక్కల జైపాల్ రెడ్డి 10 వార్డు కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి 11వ వార్డు కన్వీనర్ కటారి మైథిలి మున్సిపల్ ఏఈలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిట్రగుంట

మండలంలోని తాళ్లూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధి దారులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా డేట్ అఫ్ బర్త్ ,క్యాస్ట్ , ఇన్కమ్, డెత్ సర్టిఫికెట్లను వాలంటరీల ద్వారా అందజేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలకు కావలసిన సర్టిఫికెట్లను వాలంటీర్ల ద్వారా నమోదు చేసుకొని ఉచితంగా పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది ,సర్పంచ్ గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి

ప్రతి గడపలో మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలతో కుటుంబం ఆర్థికంగా అభివద్ధి చెందిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారనినియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలోని గన్నేపల్లి సచివాలయం పరిధిలోని గడ్డం వారి పల్లి మిట్టపల్లి జట్టువారిపల్లి కొట్టాలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విస్తతంగా ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు బుక్లెట్లను అందజేసి పథకాలు అందుతు న్నాయా లేదా మరికొన్ని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన మరి కొందరికి సిబ్బంది తక్షణమే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సుభాని, ఉపసర్పంచ్ ము త్తుజా సచివాలయ మండల కన్వీనర్ కల్లూరి కష్టారెడ్డి, నాయకులు గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి, దారపనేని చెన్నకేశవులు, దారపునేని చెన్నా రాయుడు, దారపునేని చెన్నయ్య కల్లూరితిరుపతయ్య శ్రీనివాసులు గానుగపెంట ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-సీతారామపురం: ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ గురువారం మండలంలో విస్తతంగా పర్యటించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ మండలంలోకి అడుగుపెట్టిన వెంటనే ఒక్కసారిగా పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలోని సిబ్బంది ఉలిక్కిపడ్డారు. తొలుత స్థానిక కోటవీధిలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను, బీసీ బాలుర వసతి గహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాల, రేషన్ షాపు, రేషన్ అందించే వాహనం తనిఖీ అదేవిధంగా గుండుపల్లిలోని అంగన్వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు లోపాలున్న పాఠశాలలోని సిబ్బందికి ఆదేశాలను సూచనలు జారీ చేశారు. మరి కొన్నిచోట్ల సిబ్బంది ప్రవర్తన సరి చేసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అనేక పథకాలను ప్రవేశపెట్టి నిధులను కేటాయిస్తుందన్నారు. వంటలలో ఎటువంటి నాణ్యత లోపం కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు సరిగా లేని, విధి నిర్వహణలో అలసత్వం వహించిన పలువురికి మెమోలను జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ సరుకులలో బియ్యం తప్ప మిగిలినవేమి రావడం లేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. మరి కొంతమంది ప్రజలు వారి వారి పరిధిలోని సమస్యలను తెలిపారు. కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ఉద్యోగాలకు ఎంపికైన ఫైనల్ ఇయర్ విద్యార్థులు జి. అనీల్ కుమార్, పి.విష్ణువర్ధన్, కె.మల్లికార్జున,రోషిత,సుప్రియ, కరీముల్లా తమ పరీక్షలను పూర్తి చేసుకొని చెన్నయ్ లోని ఈఓఎస్ గ్లోబ్ కంపెనీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి విద్యార్థులను అభినందించారు. ఉద్యోగంలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన


ప్రజాశక్తి-ఉదయగిరి

ఫోర్టిఫైడ్ బియ్యం గురించి ఎంఇఒలు, అంగన్వాడి సిబ్బంది ప్రజలకు వాటి ఉపయోగాలను గురించి వివరించాలని స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ పరిధిలో ముఖ్యంగా నాలుగు అంశాలపై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలన్నారు. రేషన్ డీలర్లు ఎం ఎల్ సి పాయింట్ నుండి సరైన కొలతలతో నిత్యవసర వస్తువులు బియ్యం తీసుకోవాలన్నారు. ఒక రోజుకు ఒకటిన్నర టన్ను మాత్రమే ఎండి ఆపరేటర్ కాకు పంపిణీకి ఇవ్వాలన్నారు. ఎటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప ఉన్నారు. జులై నుండే రేషన్ బియ్యం లో కూడా ఫోర్ట్ ఫైడ్ బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అక్రమాలు నివారించేందుకు ఈ బియ్యం పంపిణీ సులువైన మార్గం అన్నారు. అనంతరం మండలంలోని గడ్డం వారి పల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలు రోగాల బారిన పడకుండా సీజనల్ వ్యాధుల గురించి ప్రతి ఒక్క రికీ అవగాహన కలిగి ఉండాలని మెడి కవర్ హాస్పిటల్ జనరల్ ఫిజియాన్ డాక్టర్ కె. పెంచల్ ప్రసాద్ తెలి పారు. గురువారం ఆయన మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా శీతాకాలంలో ,వేసవి కాలంలో వచ్చే వ్యాధుల గురించి ఆయన వివరించారు. సీజనల్ వ్యాధులు మూడు రకాలుగా వైద్యబాషలో పిలుస్తారని, వర్షాకాల వ్యాధులు (మాన్సూన్ డిసీజెస్), చలి కాల వ్యాధులు (వింటర్ డిసెసెస్)మరియు ఎండా కాల వ్యాధులు(సమ్మర్ డిసీజెస్). వర్షాకాలంలో కలిగే సాధారణ అనారోగ్య సమస్యలు మలేరియా, డెంగు మరియు చికెంగున్య వంటి రోగాలు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. అదే విధంగా వాటర్ బోర్న్ డిసీజెస్ కూడా ఎక్కువ వ్యాప్తి చెందుతాయన్నారు. వాటర్ బోర్న్ రోగాలు అయిన టైఫాయిడ్, కలరా, జియార్డియాసిస్, అమోబిక్ డైసెంటరీ , లెప్టోస్పిరోసిస్ మరియు హెపటైటిస్ ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు.ఇక చలి కాల వ్యాధులు కామన్ కోల్డ్, రేస్పిరేటరి సింటిషెల్ వైరస్ ఇన్ఫెక్షన్ , ఇన్ఫ్లుఎంజా ఇన్ఫెక్షన్ , న్యుమోనియా మొదలైవన్నారు. సమ్మర్ డిసీజెస్ డిహైడ్రేషన్ , సన్ స్ట్రోక్ , హె ఫీవర్ ఫుడ్ పాయిసినింగ్ అన్నారు. ఈ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాలం వ్యాధుల నుంచి నివారణ కోసం దోమల వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దోమతెరలు, రేపెలెంట్ క్రీం వాడటం చేయడం ద్వారా మనం ఈ వ్యాధులను నివారించ వచ్చున్నారు. .వాటర్ బోర్న్ డైసెస్ లను వాటర్ ను వడకట్టడం లేదా వాటర్ ను వేడి చేసి చల్లబరచి తాగడం లేదా వాక్సిన్ వేయించుకోవడం ద్వారా వీటిని రాకుండా నివారించు కోవచ్చని తెలిపారు. వింటర్ బోర్న్ డిసీజెస్ ముఖ్యంగా కామన్ కోల్డ్, ఇన్ఫ్లుఎంజా ఆర్ న్యూమోనియా ను మనం తగు జాగ్రత్తలు పాటించి రాకుండా అరికట్ట వచ్చున్నారు. సమ్మర్ డిసీజెస్ శరీరంలో లో ఉండే నీటి శాతం లేదా లవణాల శాతం తగ్గటం వల్ల కలిగే డీహైడ్రేషన్ కు గురికాకుండా వాటర్ ని తీసుకోవడం లేదా నీడలో వుండడం, ఒకవేళ ఎండలో వెళ్లాల్సి వస్తే గొడుగు వాడటం ఎంతో శ్రేయస్కరమన్నారు.హీట్ స్ట్రోక్ వచ్చినప్పుడు వెంటనే చల్లని ప్రదేశానికి షిఫ్ట్ చేయవలసి ఉంటుంది. తరువాత పేషంట్ యొక్క కండిషన్ ను బట్టి చికిత్సలు అందజేయలన్నారు.


డాక్టర్ పెంచల ప్రసాద్


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

టోల్‌గేట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం..

ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేషన్ పరిధిలో నిర్మించబోతున్న టోల్ గెట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం సిపిఎం, సిపిఐ, టిడిపి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో నిర్మించబోతున్న టోల్ గేట్ నిర్మాణాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆపివేయాలి టోల్ గేట్ నిర్మాణం గనక జరిగితే నగర ప్రజలకు చాలా నష్టం కలుగుతుందన్నారు. ట్రాఫిక్ మొత్తం నగరంలోకి ప్రవేశించి ట్రాఫిక్ సమస్య మరింత పెరిగి రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నగరంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు విలవిలలాడుతుంటే టోల్ గేట్ నిర్మాణం జరిగితే పెద్ద పెద్ద వాహనాలు అన్నీ కూడా నగరంలోకి ప్రవేశిస్తాయని, తద్వారా రోడ్లు కూడా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి 60 కిలోమీటర్ల కి ఒక టోల్ గేట్ ఉండాలే తప్ప ఐదు పది కిలోమీటర్ల కి టోల్ గేట్లు ఉండకూడదన్నారు. ఈ టోల్ గేట్ నిర్మాణ పనులు ఆపడానికి రౌండ్ టేబుల్ సమావేశంలో పోరాట కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీకి కన్వీనర్ గా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగర మేయర్ పొట్లూరు స్రవంతి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, టిడిపి నాయకులు గిరిధర్ రెడ్డి, సిపిఐ నాయకులు అరిగెల సాయి, సయ్యద్ సిరాజ్, షానవాజ్, రామరాజు, మున్నా, ఆదినారాయణ, నాగేంద్ర, జనసేన నాయకులు సుతేష్, ఆలియా, సౌమ్య, ముస్లిం ఫెడరేషన్ నాయకులు జియా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని వావిళ్ల పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి, అంగన్వాడి సెంటర్‌ను కలెక్టరు ఎం హరి నారాయణ సందర్శించారు. విద్యార్థుల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు.పిల్లలు వయసుకు తగిన బరువు, ఎత్తు ఉన్నారో లేదో కొలిపించారు.పిల్లలను చిన్నపిల్లల డాక్టర్లకు చూపించాలని అంగన్వాడి వర్కర్‌కు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

రెండు రోజుల క్రితం మండలంలోని ఇస్కపల్లిలో విద్యుత్‌షాక్‌కు గురై మతిచెందిన వడ్డీ లక్ష్మి కుటుంబాన్ని గురువారం కాకర్ల సురేష్ పరామర్శించారు. వారికి ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థిస్తూ రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకుడు నాగినేని వెంకటేశ్వర్లు, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణం కచ్చేరీ మిట్ట నివాసి కీర్తిశేషులు శిఖరం.శ్రీనివాస వరప్రసాద రావు జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. సతీమణి శిఖరం.సుజాత, వారి కుమారులు కావలి పట్టణంలోని శివరామ సుబ్బయ్య కాలనీ, చెరువు కట్ట గిరిజన సంఘంలోని నిరుపేద గిరిజనులకు 100 భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, వాలంటీర్ .షాహీనా,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని నెల్లూరునుంచి బళ్లారి వెళ్తున్న బొగ్గు లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీముందు భాగం నుజ్జునుజ్జు కాగా డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్పగాయా లయ్యాయి

